జగనన్న సురక్షతో ప్రతి కుటుంబానికి లబ్ధి



ఒంగోలు 11వ డివిజన్‌లో సర్టిఫికెట్లు అందజేస్తున్న మేయర్ గంగాడ సుజాత



కండ్లగుంటలో సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ శ్రీనివాసులు, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి

● జేసీ శ్రీనివాసులు

నాగులుప్పలపాడు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరనుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. నాగులుప్పలపాడు మండలంలోని కండ్లగుంట సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జేసీ పాల్గొని మాట్లాడారు. కనపర్తి 1 సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, ఇటువంటి మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. కండ్లగుంట, కనపర్తి సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు జేసీ శ్రీనివాసులు, ఎంపీపీ దంపతుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందిచారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, సర్పంచ్ పల్లెర్ల అంజిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాద పవన్, పాలపర్తి రత్తయ్య, కోమట్ల త్రినాథ్‌రెడ్డి గండి వెంకట్రావు, తహసీల్దార్ సుజన్‌కుమార్, ఎంపీడీఓ జయమణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ చేసిన మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: నగరంలోని 9, 11 డివిజన్లలో గల సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పులివెంకటరెడ్డికాలనీ, రైల్వేస్టేషన్ రోడ్డులో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వెంగముక్కలపాలెంలో ఇంటింటి సర్వే...

నగరంలోని వెంగముక్కపాలెంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న సురక్ష విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కఠారి శంకర్, గోలి తిరుపతిరావు, కార్పొరేటర్లు వెన్నపూస శోభారాణి వెంకటరెడ్డి, గంగవరపు ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఎంతకే మాల్యాద్రి, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గొప్ప కార్యక్రమం.. జగనన్న సురక్ష : ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

ఒంగోలు రూరల్: కులం, మతం, ప్రాంతం, పార్టీలనే భేదాలు లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని దేవరంపాడు క్లస్టర్ గ్రామాలైన దేవరంపాడు, దేవరంపాడు దళితవాడ, బొద్దులూరివారిపాలెంకు సంబంధించి శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దేవరంపాడు సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేవరంపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఒంగోలు తహసీల్దార్ పి.మురళి, ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, కరవది సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో పి.అజిత, సొసైటీ చైర్మన్, ఈవోఆర్డీ, సర్పంచులు కవిత, మహాలక్ష్మి, సచివాలయ కన్వీనర్ సోమశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అంచిపోగు రమేష్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎం.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు.

మడనూరులో...

మడనూరు (కొత్తపట్నం): మడనూరులోని 1, 2 సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం 322 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, తహసీల్దార్ బీవీ రమణారావు, మండల ఉపాధ్యక్షురాలు శెట్టి కోటేశ్వరమ్మ, రాష్ట్ర మత్స్యకార వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాయల సుమతి, సర్పంచ్ గంగవరపు కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ వెంకట్రావు, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సామంతుల వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ బద్దేల ప్రమోద్‌రెడ్డి, ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండమాలలో...

గుండమాల గ్రామంలో మండల ప్రత్యేక అధికారి అర్చన సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో పి.సుజాత, డీటీ అర్జున్‌రెడ్డి, సర్పంచ్ కారాని జయరావు, కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, లావణ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తించేలా సర్టిఫికెట్లు : మద్దిపాడు ఎంపీపీ అరుణ కోటిరెడ్డి

మద్దిపాడు: అర్హులందరికీ పథకాలు వర్తింపజేసేందుకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మద్దిపాడు మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, గుడ్డపాతల రవి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, బొమ్మల రామాంజనేయులు, పల్లపు అన్వేష్, స్పెషల్ ఆఫీసర్ వరకుమార్, తహసీల్దార్ రజనీకుమారి, ఏఓ సుబ్బారావు, ఆకుల శ్రీనివాసరావు, దేవరపల్లి శ్రీనివాసరెడ్డి, నైనాల శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, సెక్రటరీ విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

బసవన్నపాలెంలో...

మద్దిపాడు మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీటీ ఆశాజ్యోతి, ఎంపీటీసీ రెబ్బవరపు ప్రమీల, సర్పంచ్ రావి అరుణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, జేసీఎస్ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాసరావు, పూనాటి అప్పారావు, ఉప సర్పంచ్ కోయి శ్రీనివాసరావు, రావి రవి, నల్లూరి రాంబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి...

చీమకుర్తి: జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సంతనూతలపాడు ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ ప్రజలకు సూచించారు. శుక్రవారం సంతనూతలపాడు-1 సచివాలయం పరిధిలో స్థానిక అధికారులతో కలిసి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు పొందేందుకు కావాల్సిన 11 రకాల సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్న 562 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



మడనూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, అధికారులు



ఇనమనమెళ్లూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వరకుమార్



దేవరంపాడులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సంతనూతలపాడులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నేడు వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చీమకుర్తి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తెలిపారు. సంతనూతలపాడు మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం దుంపా చెంచిరెడ్డితో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, వ్యవసాయాధికారులు పరిశీలించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని దుంపా చెంచిరెడ్డి కోరారు.

ప్రతిష్టాత్మకంగా జాబ్‌మేళా

ఒంగోలు సబర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగులకు జాబ్ మేళాలు నిర్వహిస్తోందని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. స్థానిక టీటీడీసీలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు ఏ విధమైన సేవలందించాలా అని నిరంతరం ఆలోచిస్తూనే ఉంటారన్నారు. స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేయడం, శిక్షణ తరగతులు నిర్వహించడం లాంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా మేనేజర్ లోకనాథ్ పాల్గొన్నారు.

కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం...

ఒంగోలు టౌన్: రంగస్థల కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. రంగభూమి కళాకారుల సంఘం 6వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన జానపద నృత్య పోటీలను నటరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఆమె ప్రారంభించారు. రంగస్థల కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. సంఘ అధ్యక్షుడు బేతంశెట్టి హరిబాబు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, నాయకులు రాయపాటి అంకయ్య, ప్రముఖ నేత్ర వైద్యురాలు మాధురి, ప్రముఖ నృత్య కళాకారిణి డా.లక్ష్మీశ్వేత, అంగలకుర్తి ప్రసాద్, దేనువకొండ సుబ్బయ్య, వాకా సంజీవరెడ్డి, మాకా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

మరో స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలి

ఒంగోలు టౌన్: దేశంలోని కోట్లాది ప్రజల శ్రమశక్తిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమికొట్టేందుకు ప్రజలు మరో స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలని అఖిల భారత కిసాన్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులోని బృందావన్ గార్డెన్‌లో శుక్రవారం వ్యవసాయ రంగంలో సంక్షోభం -పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

నేడు వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు

ఒంగోలు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర కన్వీనర్ కఠారి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.45కు స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి హాజరవుతారని తెలిపారు. అనంతరం 10 గంటలకు అక్కడే రైతు దినోత్సవం, 10.30కు 33వ డివిజన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు, 10.45కు మాతాశిశు వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ, 11 గంటలకు చర్చిసెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ్, 11.15కు ఇస్లాంపేటలోని గోరంట్ల కాంప్లెక్స్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళి, 11.30కు బలరాం కాలనీలో నివాళి, 11.45కు చర్చి సెంటర్‌లో అన్నదానం, 12 గంటలకు సెయింట్ జేవియర్స్ ఎదురుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులు, 12.15కు మారుతీనగర్ ఉమామనోవికాస కేంద్రంలో అన్నదానం, కేక్ కటింగ్, 12.30కు వెంకటేశ్వరకాలనీలోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శంకర్ వెల్లడించారు. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

మద్దిపాడులో...

మద్దిపాడు: వైఎస్సార్ జయంతిని మద్దిపాడులో ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

చీమకుర్తిలో...

చీమకుర్తి: చీమకుర్తిలో నిర్వహించే వైఎస్సార్ జయంతిలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి కోరారు. స్థానిక బూచేపల్లి కల్యాణ మండపం, పోలీస్‌స్టేషన్ వద్ద, ఎస్‌ఎస్‌పీ కాలనీ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

పీహెచ్‌సీలో ల్యాబ్ ప్రారంభం

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కల పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన రక్త పరీక్షల ల్యాబ్‌ను ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. డాక్టర్ శివపార్వతి మాట్లాడుతూ ఈ ల్యాబ్‌లో మొత్తం 27 రకాల పరీక్షలు చేస్తామని చెప్పారు. అనంతరం హాస్పిటల్లో పాడుబడిన మీటింగ్ హాలు, డాక్టర్ల నివాసాలను ఎంపీపీ, డాక్టర్లు పరిశీలించి బాగుచేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, సర్పంచ్ మేడికొండ సునీత, మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, బద్దేల ప్రమోద్‌రెడ్డి, డాక్టర్ హేనా, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యపై జిజ్ఞాస పెంపొందించాలి

ఒంగోలు: విద్యార్థుల్లో విద్యపట్ల జిజ్ఞాస పెంపొందించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు బి.పద్మావతి పేర్కొన్నారు. స్థానిక సంతపేటలోని సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ 2ను శుక్రవారం సందర్శించి మాట్లాడారు. హాస్టల్ వార్డెన్ శ్రీలత, బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు నీలిమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మావతి